GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 6 | సంచిక : 243 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | గురువారం 25-04-2024 | పేజీలు : 3

ఇంటర్ సప్లమెంటరీ విద్యార్థులకు...
టీ మీడియా ఉచిత సహకారం
ఇంటర్ తప్పిన విద్యార్థులు సప్లమెంటరి పరీక్షలకు తయారు అవడం కోసం అవసరం అయిన స్టడీ రూమ్ కోసం ఉచితంగా ఖమ్మం నగరం (తెలంగాణ) మామిళ్ళగూడెంలోని...
టీ-మీడియా కార్యాలయంలో "అకామీడేషన్" ఇవ్వడం జరుగుతుంది
ఉదయం 11 గం.ల నుండి రాత్రి 10 గం.ల వరకు వినియోగించుకోవచ్చు.
నోట్ : విద్యార్థులు, స్థానికులకు మాత్రమే, నిబంధనలు వర్తిస్థాయి.
వివరాలకు "ఇంటర్ స్టడీ" అని 8919710365 కి మెసెజ్ చేయండి.
GSTIN:36FDKPS1308P1ZX
టి-మీడియా
సామాజికం ... ప్రజల పక్షం...
epaper,www.tmedia.net.in YouTube facebook

## పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు..

# కట్టుదిట్టమైన చర్యలు

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్
- ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష






**టీ మీడియా ఏప్రిల్ 24.,హైదరాబాద్:**
సజావుగా పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. బుధవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి నామినేషన్ల స్క్రూటీని, బ్యాలెట్ పేపర్ ముద్రణ, హోం ఓటింగ్, ఓటర్ స్లిప్పుల పంపిణీ, తదితర అంశాలపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో నూతన కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ, పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించి ఓటరు తుది జాబితా రూపొందించాలని, ఎన్నికలలో పోటీ చేసే ప్రతి అభ్యర్థికి తుది ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల వివరాలు అందించాలని, ప్రతి ఓటర్ కు ఓటర్ స్లిప్పు పంపిణీ కోసం నిర్దేశిత షెడ్యూల్ రూపొందించి బూత్ స్థాయి అధికారుల ద్వారా ప్రతి ఓటర్ కు ఓటర్ స్లిప్పు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో అవసరమైన మౌళిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని, వేసవి కాలంలో పోలింగ్ జరుగుతున్న నేపథ్యంలో ఓటింగ్ లైన్ల వద్ద నీడ కల్పించేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలకు వచ్చే ఓటర్లకు త్రాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని, జిల్లాలో వెబ్ క్యాస్టింగ్ చేస్తున్న పోలింగ్ కేంద్రాల వివరాలు సమర్పించాలని, మిగిలిన పోలింగ్ కేంద్రాల బయట సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. నామినేషన్ల స్వీకరణ చివరి రోజు అధిక సంఖ్యలో నామినేషన్లు దాఖలు అయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో రిటర్నింగ్ అధికారుల కార్యాలయం వద్ద అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఆర్.ఓ. కార్యాలయం బయట, లోపల గడియారం ఏర్పాటు చేయాలని, ఏప్రిల్ 25 మధ్యాహ్నం 3 గంటల లోపు రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి వచ్చిన ప్రతి అభ్యర్థికి నామినేషన్ వేసే అవకాశం కల్పించాలని అన్నారు. ఏప్రిల్ 26న నామినేషన్ల స్క్రూటీని ప్రక్రియ భారత ఎన్నికల కమీషన్ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పక్కాగా నిర్వహించాలని అన్నారు. ఖచ్చితమైన కారణాలు ఉంటే మాత్రమే నామినేషన్ తిరస్కరణ చేయాలని అన్నారు. నామినేషన్ స్క్రుటిని ప్రక్రియ ముగిసిన తర్వాత ఆమోదించిన నామినేషన్ వివరాలు హార్డ్, సాఫ్ట్ కాపీలు సమర్పించాలని అన్నారు. ఏప్రిల్ 29 నామినేషన్ ఉపసంహరణ గడువు ముగిసిన తర్వాత పోటిలో ఉన్న అభ్యర్థుల వివరాలను హార్డ్, సాఫ్ట్ కాపీలు సమర్పించాలని అన్నారు. పోటిలో ఉన్న స్వతంత్ర అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ పేపర్ల ముద్రణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈవిఎం యంత్రాలపై బ్యాలెట్ పత్రాల కమీషనింగ్ కు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఫారం 12డీ కింద ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించు కునేందుకు దరఖాస్తు చేసుకున్న దివ్యాంగులు, సీనియర్ సిటిజన్లు, పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించు కునేందుకు దరఖాస్తు చేసుకున్న అత్యవసర విధుల నిర్వహణ వివరాలు పకడ్బందీగా నమోదు చేయాలని అన్నారు. ఇంటి వద్ద నుంచి దివ్యాంగులు, సీనియర్ సిటిజన్ల ఓట్ల స్వీకరణకు అవసరమైన మేర బృందాలను ఏర్పాటు చేయాలని, పక్కా షెడ్యూల్ రుపోందించి ఆ సమాచారం దరఖాస్తుదారులకు అందించాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ వద్ద పోస్టల్ బ్యాలెట్ ఓట్ల నమోదుకు ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని, పోస్టల్ బ్యాలెట్ స్ట్రాంగ్ రూమ్ సిద్ధం చేయాలని అన్నారు. మే 13న పకడ్బందీగా పోలింగ్ జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ విధులలో పాల్గొనే సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించాలని, అసెంబ్లీ సెగ్మెంట్ వారీగా డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు రిసెప్షన్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. మే 13న ఉదయం మాక్ పోల్ నిర్వహించాలని, ప్రతి రెండు గంటలకు పోలింగ్ వివరాలను ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలని, పోలింగ్ ప్రక్రియలో ఈవీఎం యంత్రాలు ఇబ్బందులకు గురైతే వెంటనే రిజర్వ్ ఈవిఎం యంత్రాలను సెక్టార్ అధికారులు మార్చే విధంగా సన్నద్ధంగా ఉండాలని అన్నారు. పోలింగ్ ముగిసిన తర్వాత ప్రతి పోలింగ్ కేంద్రం నుంచి అవసరమైన నివేదికలు పకడ్బందీగా నమోదుచేసి అందించేలా జాగ్రత్తలు వహించాలని, పోలింగ్ శాతంపై అందించే నివేదికలు పక్కాగా ఉండాలన్నారు. ఎన్నికల నేపథ్యంలో వచ్చే ఫిర్యాదుల సత్వర పరిష్కారం అందేలా చూడాలని అన్నారు. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్క సిబ్బందికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు అందించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, అధికారులతో మాట్లాడుతూ, ఓటర్ల తుది జాబితా రూపొందించి రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి వారికి అందించాలని అన్నారు. ఓటర్ స్లిప్పుల పంపిణి పకడ్బందిగా జరిగేలా చూడాలని అన్నారు. పోలింగ్ సిబ్బంది రెండవ ర్యాండమేషన్ ప్రక్రియ సకాలంలో జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద పోలింగ్ సిబ్బందికి అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా ఉండేలా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, డిఆర్డీఓ సన్యాసయ్య, జెడ్పి సిఇఓ వినోద్, సిపిఓ శ్రీనివాస్, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరామ్, కలెక్టరేట్ ఏవో అరుణ, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, ఎన్ఐసి కోఆర్డినేటర్ రాంప్రసాద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ ఇంటర్ ఫలితాల్లో


# 64.19 శాతం పాస్

## భారీగా తగ్గిన ఉత్తీర్ణత శాతం




**టి మీడియా, ఏప్రిల్ 24,హైదరాబాద్:**
విడుదలైన ఇంటర్ ఫలితాల్లో 64.19 శాతం మాత్రమే ఉత్తీర్ణత శాతం నమోదైంది. ఇంటర్ ఫస్ట్ ఇయర్ లో 60.01%, ఇంటర్ సెకండ్ ఇయర్ లో 64.16% ఉత్తీర్ణత నమోదైంది. ఈ ఏడాది జనరల్ కోర్సుల్లో రెగ్యులర్ విద్యార్థులు 4,01,445 మంది, ప్రైవేట్ విద్యార్థులు 54,228 మంది, వొకేషన్ల్ రెగ్యులర్ 42,723, ప్రైవేట్‌లో 3,884 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. అంటే మొత్తం 5,02,280 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. మొత్తం 3,22,432 మంది అంటే 64.19 శాతం ఉత్తీర్ణత పొందారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్ 60.01 శాతం ఉత్తీర్ణత, ఇంటర్ సెకండ్ ఇయర్‌లో 64.16 శాతం ఉత్తీర్ణత శాతం నమోదైంది. తెలంగాణ ఇంటర్మీడియట్ 2024 ప్రథమ, ద్వితియ సంవత్సర ఫలితాలు ఇక్కడ చెక్ చేసుకోండి. ఎంపీసీ గ్రూప్ టాప్.. హెఈసీ గ్రూప్ లీస్ట్. గ్రూప్ వైజ్ చూస్తే.. ఫస్ట్ ఇయర్ ఎంపీసీలో 68.52 శాతం, సెకండ్ ఇయర్‌లో 73.85 శాతం ఉత్తీర్ణత పొందారు. బైపీసీలో ఫస్ట్ ఇయర్ 67.34 శాతం, సెకండ్ ఇయర్ 67.52 శాతం, సీఈసీ ఫస్ట్ ఇయర్ 41.73 శాతం, సెకండ్ ఇయర్‌లో 44.81 శాతం, హెచ్ఈసీలో 31.57 శాతం, సెకండ్ ఇయర్‌లో 43.51 శాతం, ఎమ్ఈసీ ఫస్ట్ ఇయర్‌లో 50.51 శాతం, సెకండ్ ఇయర్‌లో 59.93 శాతం ఉత్తీర్ణత నమోదైంది.

## ఇంటర్ ఫలితాల్లో స్టేట్ ప్రథమ ర్యాంకర్లు



**టి మీడియా, ఏప్రిల్ 24,హైదరాబాద్:**
తెలంగాణ ఇంటర్ ఫస్ట్, సెకండ్ ఇయర్ ఫలితాల్లో స్టేట్ టాపర్లుగా ఇద్దరు అమ్మాయిలు నిలిచారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో మేడ్చల్ జిల్లాకు చెందిన వనపల్లి చరిష్మా శివ సాయి, సంగారెడ్డికి చెందిన ధ్రువి తప్లియాల్ అనే ఇద్దరు విద్యార్థులు మొత్తం 1000 మార్కులకు గానూ 994 మార్కులతో స్టేట్ 1%ర% ర్యాంక్ సాధించారు. దీంతో ఇద్దరూ స్టేట్ ఫస్ట్ ర్యాంకర్లుగా నిలిచారు. టాపర్లుగా నిలిచిన ఈ ఇద్దరికీ పలువురు అభినందనలు తెలుపుతున్నారు.తెలంగాణ ఇంటర్మీడియట్ 2024 ప్రథమ, ద్వితియ సంవత్సర ఫలితాలు ఇక్కడ చెక్ చేసుకోండి. ఈ ఏడాది మొత్తం 8,31,858 మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలకు హాజరుకాగా వీరిలో ఫస్ట్ ఇయర్‌లో 2,87,261మంది అంటే 60.01 శాతం, సెకండ్ ఇయర్‌లో 3,22,432 మంది అంటే 64.19 శాతం ఉత్తీర్ణత నమోదైంది. వొకేషనల్ ఫస్ట్ ఇయర్‌లో 24,432 మంది పరీక్షలు రాస్తే వారిలో 50.57 శాతం ఉత్తీర్ణత పొందారు. ఇక సెకండ్ ఇయర్‌లో వొకేషనల్ రెగ్యులర్ 42,723 పరీక్షలు రాస్తే 27,287 మంది, ప్రైవేట్ 3,884 పరీక్షలు రాస్తే 1549 మంది పాస్ అయ్యారు.

# కోటక్ మహీంద్రాకు ఆర్బీఐ షాక్




**టీ మీడియా ,ఏప్రిల్ 24,హైదరాబాద్:** కోటక్ మహీంద్రా బ్యాంకుకు ఆర్బీఐ షాక్ ఇచ్చింది. క్రెడిట్ కార్డుల జారీ, కొత్త కస్టమర్ల చేరికపై ఆంక్షలు విధించింది. ఆన్‌లైన్, మొబైల్ బ్యాంకింగ్ ఛానల్స్ ద్వారా కొత్త కస్టమర్లను చేర్చుకోవడంపై ఆంక్షలు విధించింది. కొత్త క్రెడిట్ కార్డుల జారీ నిలిపివేయాలని ఆదేశించింది. ఐటీ రిస్క్ మేనేజ్మెంట్ లో లోపాలు గుర్తించిన నేపథ్యంలో కేంద్రబ్యాంకు ఈ చర్యలు చేపట్టింది. ఆర్బీఐ ఐటీ పరిశీలనలో వరుసగా రెండేళ్లు లోపాలు వెలుగు చూశాయి. 2022, 2023 సంవత్సరాల్లో ఆర్బీఐ గుర్తించిన లోపాలను కోటక్ మహీంద్రా బ్యాంకు సమగ్రంగా%ా% సమయానుకూలంగా పరిష్కరించడంలో విఫలం కావడంతో ఈ చర్యలు చేపట్టినట్లు ఆర్బీఐ వెల్లడించింది. ఐటీ ఇన్వెంటరీ మేనేజ్మెంట్, యూజర్ యాక్సెస్ మేనేజ్మెంట్, వెండార్ రిస్క్ మేనేజ్మెంట్, డేటా సెక్యూరిటీ అండ్ డేటా లీక్ ప్రివెన్షన్ స్ట్రాటెజీ వంటి అంశాల్లో లోపాలను గుర్తించినట్లు ఆర్బీఐ తెలిపింది. ఐటీ రిస్క్, ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ గవర్నెన్స్ విషయంలో 2022, 2023 సంవత్సరాల్లో మార్గదర్శకాలు పాటించలేదని తెలిపింది.

# నితిన్ గడ్కరీకి అస్వస్థత




**టీ మీడియా, ఏప్రిల్ 24,ముంబయి:**
కేంద్ర మంత్రి అభ్యర్థి నితిన్ గడ్కరీ బుధవారం అస్వస్థతకు గురయ్యారు. మహారాష్ట్ర లోని యవత్మాల్‌లో ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతూ.. స్పృహ కోల్పోయారు. యవత్మాల్-వాశిమ్ స్థానం నుంచి మహాయుతి కూటమి తరఫున సీఎం ఏక్‌నాథ్ శిందే వర్గానికి చెందిన శివసేన నాయకురాలు రాజశ్రీ పాటిల్ పోటీ చేస్తున్నారు. ఆమె తరఫున ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న గడ్కరీ సభలో మాట్లాడుతుండగా ఒక్కసారిగా కిందపడిపోయారు. ఇతర నేతలు, కార్యకర్తలు వెంటనే ఆయనను ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయనను వైద్యులు పర్యవేక్షిస్తున్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉన్నట్లు తెలుస్తోంది.

## ఢిల్లీలో తమిళనాడు రైతుల నిరసన

# పుర్రెలు, ఎముకలతో నిరసనలు



**టి మీడియా, ఏప్రిల్ 24, ఢిల్లీ :**
ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద తమిళనాడు రైతులు పంటలకు మద్దతు ధర కోరుతూ నిరసనకు దిగారు. ఆత్మహత్య చేసుకున్న రైతుల కపాలాలు, ఎముకలతో వారు నిరసన తెలిపారు. నదుల అనుసంధానం కూడా జరగలేదని పేర్కొన్నారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని 2019లో ప్రకటించిన మోదీ ప్రభుత్వం ఇప్పటివరకూ ఆచరణలోకి తీసుకురాలేకపోయిందని నేషనల్ సౌత్ ఇండియన్ రివర్ ఇంటర్ లింకింగ్ ఫార్మర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అయ్యకన్ను మండిపడ్డారు. తమ డిమాండ్లను ప్రభుత్వం బేఖాతరు చేస్తే వారణాసిలో ప్రధానిపై లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేస్తామని రైతులు హెచ్చరించారు.

# గీత కార్మికులకు అండగా ఉంటా

**మాజీ మంత్రి కేటీఆర్**



**టీ మీడియా ,ఏప్రిల్ 24 ,తంగళ్ళపల్లి:**
నిత్యం ఉపాధి పొందే గీత కార్మికుల తాటివనం ప్రమాదవశాత్తు కాలిపోయిందని వాటిపై ఉపాధి పొందేకి గీత కార్మికులందరికీ అండగా ఉంటానని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. తంగళ్ళపల్లి మండలం తాడూరు గ్రామంలో ఇటీవల ప్రమాదవశాత్తు కాలిపోయిన తాటివనాన్ని బుధవారం ఆయన పరిశీలించారు. అలాగే గీత కార్మికులతో మాట్లాడారు. భారీగానే తాటి వనం కాలిపోయిందని ఇవి మళ్లీ చిగురిస్తాయా అని అడిగి తెలుసుకున్నారు. లేదంటే వాటి స్థానంలో అవి తొలగించి కొత్త చెట్లను ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. గీత కార్మికులకు బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఎప్పుడు అండగా ఉందని, ప్రభుత్వం లేకపోయినా సరే బిఆర్ఎస్ పార్టీ నేత,గీత కార్మికులకు తోడు నీడగా పనిచేస్తుందన్నారు. అనంతరం గీత కార్మికులు ఆదుకోవాలని మాజీ మంత్రి కేటీఆర్ కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం గోపాలరావు పల్లె గ్రామంలో జరుగుతున్న ఎల్లమ్మ సిద్దు గానికి హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే పాపయ్య పల్లె గ్రామంలో జరుగుతున్న పెళ్లికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.



## ప్రమాదానికి గురైన

# కేసీఆర్ కాన్వాయ్..

### తప్పిన పెను ప్రమాదం..

**టీ మీడియా ఏప్రిల్ 24.నల్గొండ:**
కేసీఆర్ కాన్వాయ్ ప్రమాదానికి గురైంది. పలు వాహనాలు స్వల్పంగా ధ్వంసమయ్యాయి. తృటిలో పెను ప్రమాదం తప్పింది. నల్గొండ జిల్లా లోక్ సభ ఎన్నికల ప్రచారానికి వెళ్తున్న కేసీఆర్ కాన్వాయ్?లో ప్రమాదం చోటు చేసుకుంది. కాన్వాయ్?లో ప్రయాణిస్తున్న సమయంలో ఒక వాహనానికి మరొకటి ఢీకొని అలా 8 వాహనాలు స్వల్పంగా ధ్వంసమయ్యాయి. కాన్వాయ్ లో ప్రయాణిస్తున్న వారికి ఎలాంటి ప్రమాదం జరగలేదు. కేసీఆర్ సహా అందరూ సురక్షితంగా బయటపడ్డారు. నల్లగొండ జిల్లా వేముల పల్లి వద్ద కేసీఆర్ కాన్వాయ్ ప్రమాదానికి గురైంది. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల తరువాత అనేక అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడ్డ కేసీఆర్ సుదీర్ఘ విరామం తరువాత తిరిగి ప్రజాక్షేత్రంలోని వచ్చారు. గతంలో కరీంనగర్?లో పర్యటించి రైతుల సమస్యలను తెలుసుకున్న కేసీఆర్ ప్రస్తుతం లోక్ సభ ఎన్నికల ప్రచారానికి సిద్ధమయ్యారు. అందులో భాగంగానే బస్సుయాత్రను చేపట్టారు. అయితే మిర్యాలగూడ బహిరంగసభలో పాల్గొనేందుకు బయలుదేరిన కేసీఆర్?కు వేముల పల్లి వద్ద ఈ ప్రమాదం జరిగింది.

# గల్లీ కో బెల్ట్..ఎనీ టైం మందు

• కోడ్ ఉన్నా యథేచ్ఛగా బెల్ట్ షాపుల నిర్వహణ..

**టి మీడియా, ఏప్రిల్ 24,హైదరాబాద్:**
లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో దేశవ్యాప్తంగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లోకి వచ్చిన సంగతి అందరికీ తెలిసిందే.. కానీ, హైదరాబాద్ మహానగరం పరిధిలోని పలు వార్డులలో ముఖ్యంగా పాతబస్తీ పరధిలో ఎన్నికల కోడ్ అమల్లో ఉందా లేదా అనే అనుమానం కలుగుతుంది. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలులో ఉన్న వైన్స్ షాపుల నుండి పట్టణంలోని బెల్ట్ షాపులకు ఆటో, బైకుల ద్వారా యధేచ్ఛగా మద్యం సరఫరా చేస్తూ ప్రతి గల్లీల్లో కూడా మద్యాన్ని ఏరులై పారిస్తున్నారు. అన్ని విషయాల్లో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ను అమలు చేస్తున్న అధికారులు మద్యం విషయంలో మీనమేషాలు లెక్కిస్తూ లోపాయి కారంగా బెల్ట్ షాపు యాజమాన్యానికి సహకరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిరంతరం నిఘా ఉన్నప్పటికీ ఎక్సైజ్, పోలీస్ శాఖల అధికారులు ఎన్నికల డ్యూటీలో గస్తీ కాస్తున్నా ఇంత ఈజీగా బెల్ట్ షాపులకు మద్యం సరఫరా ఎలా అవుతుందని..? నగరంలో బెల్ట్ షాపుల ద్వారా మద్యం విక్రయాలు ఎలా జరుగుతున్నాయని ప్రశ్నిస్తున్నారు. హైదరాబాద్ నగరంలోని పాతబస్తీ చార్మినార్, చత్రినాక, బండ్లగూడ, చాంద్రాయణగుట్ట, ఫలక్‌నుమా ప్రాంతాల్లో దాదాపు ప్రతి కిరాణా షాపు, కూల్ డ్రింక్ షాపులు ఒక బెల్ట్ షాపుగా మారి ఎమ్మార్పీ ధరలకు మార్కెట్లో దొరకాల్సిన మద్యాన్ని రూ.20నుండి రూ. 50 వరకు అధిక ధరలకు విక్రయిస్తున్న




ఎవరూ నోరు మెదపకుండా చోద్యం చూస్తూ ఉండిపోవడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

అప్పుడప్పుడు చుట్టపు చూపుగా వచ్చి అడపాదడపా ఒకటి రెండు కేసులు నమోదు చేస్తున్నారు. కానీ అందరికీ తెలిసే అధికారికంగా బెల్ట్ దందా జోరుగా నడుస్తుందని మద్యం ప్రియులే బహిరంగంగా మాట్లాడుకుంటున్నారు. ఎక్సైజ్ శాఖ పరిధిలో నగరంలోని అన్ని బెల్ట్ షాపుల దందా జోరుగా సాగుతుంది. బెల్ట్స్ షాపుల దందాను అరికట్టాల్సిన ఎక్సైజ్ పోలీసులు, పోలీసులు బెల్ట్ షాపు యాజమాన్యం ఇచ్చే మామూళ్లకు అలవాటు పడి చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు కూడా వెల్లువెత్తుతున్నాయి.ఎన్నికల కోడ్ పుణ్యమా అని బెల్ట్ దందా లాభసాటిగా ఉండడంతో గతంలో కేవలం కిరాణా షాపులు మాత్రమే నిర్వహించేవారు కూడా నిబంధనలకు విరుద్ధంగా వార్డులలోని కిరాణా షాపుల్లో శీతల పానీయాలకు తోడుగా కొత్తగా బెల్ట్ దందా షురూ చేయడం గమనార్హం. ఎటువంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేసుకున్న బెల్ట్ షాపుల్లో బ్రాండెడ్ మద్యం తెల్లవారుజాము నుండి అర్ధరాత్రి వరకు ఎంతైనా దొరుకుతుందని పేర్కొంటున్నారు. దీంతో యువత మద్యానికి బానిసలుగా మారి తాగిన మైకంలో గొడవలకు దీగుతున్నారని.. బెల్టు దుకాణాల మధ్య ఉన్న ఇండ్ల యజమానులు ఆరోపిస్తున్నారు. ఇలా నగరంలోని బెల్ట్ షాపుల దందా విచ్చలవిడిగా కొనసాగుతున్న చర్యలు మాత్రం సున్నాఅని అంటున్నారు.మరోవైపు ఇళ్ల మధ్యలోనే బెల్ట్ దందా కొనసాగడంతో మహిళలు అభ్యంతరాలు వ్యక్తం చేసినా పట్టించుకోకపోవడంతో అధికారుల అండదండలతో కొనసాగుతున్నాయనేది ప్రధానంగా వినిపిస్తున్నమాట. దీనితో అసలు ఇక్కడ ఎన్నికల కోడ్ అమలులో ఉందా లేదా అనేది అర్ధం కావడం లేదని సామాన్యులు సైతం వాపోతు న్నారు. అదే అదునుగా భావించిన రాజకీయ నాయకులు మద్యం మత్తులో ప్రజలను మభ్యపెట్టి ఓట్లకు గాలం వేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎన్నికలు సజావుగా జరగాలంటే బెల్ట్ షాపుల ద్వారా మద్యం అమ్మకాలను కట్టడి చేయాలని కోరుతున్నారు.

# తెలంగాణ ఇంటర్ సప్లిమెంటరీ, రీకౌంటింగ్ షెడ్యూల్

• నేటినుండి ఫీజు చెల్లింపులు

**టి మీడియా, ఏప్రిల్ 24,హైదరాబాద్:**
తెలంగాణ ఇంటర్ ఫలితాల్లో పరీక్షల్లో తక్కువ మార్కులు వచ్చాయని భావించే వారితో పాటు ఫెయిల్ అయిన వారికి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు ఇంటర్ బోర్డు షెడ్యూల్ విడుదల చేసింది. సప్లిమెంటరీ పరీక్షలు మే 24వ తేదీ నుంచి ప్రారంభం అవుతాయి. రోజుకు రెండు సెషన్ల చొప్పున పరీక్షలు జరుగుతాయి. మొదటి సెషన్ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, రెండో సెషన్ మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు జరుగుతుంది. సప్లిమెంటరీ పరీక్షలు రాసేవారు ఏప్రిల్ 25 నుంచి అంటే రేపట్నుంచి ఫీజు చెల్లించాలి. మే 5వ తేదీ వరకు ఫీజు చెల్లించవచ్చు.




## రీ కౌంటింగ్, రీ వెరిఫికేషన్‌కు కూడా ఫీజు చెల్లింపులు

ఇంటర్ సమాధాన పత్రాల రీ కౌంటింగ్, రీ వెరిఫికేషన్‌కు కూడా ఫీజు చెల్లింపులు చేయవచ్చు. ఫీజులను కేవలం ఆన్‌లైన్‌లో మాత్రమే చెల్లించాలి.రీ కౌంటింగ్‌కు ఒక్కో పేపర్‌కు రూ.100, కాపీ కమ్ రీ వెరిఫికేషన్‌కు ఒక్కో పేపర్‌కు రూ.600 ఫీజుగా చెల్లించాలి. రీ కౌంటింగ్, రీ వెరిఫికేషన్‌కు ఏప్రిల్ 25 నుంచి మే 5వ తేదీ వరకు ఫీజు చెల్లించడానికి ఇంటర్ బోర్డు అనుమతించింది.2023-24 విద్యా సంవత్సరానికిగానూ ఇంటర్ ఫస్ట్, సెకండ్ ఇయర్ రెండు సంవత్సరాలకు కలిపి అమ్మాయిలు పైచేయి సాధించారు. ఈ సంవత్సరం రెండు యేళ్లకు కలిపి మొత్తం 69.46 శాతం ఉత్తీర్ణత నమోదైంది. కాగా ఈ ఏడాది మొత్తం 9,80,978 మంది విద్యార్థులు పరీక్ష ఫీజు చెల్లించగా.. వీరిలో మొత్తం 8,31,858 మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలకు హాజరయ్యారు.

## ఇంటర్ ఒకేషనల్ పరీక్షల్లో టౌన్ ఫస్ట్ ర్యాంకు సాధించిన సానియా

• అభినందించిన కళాశాల యాజమాన్యం

**టీ మీడియా, ఏప్రిల్ 24, వనపర్తి బ్యూరో :**
ఇంటర్మీడియట్ ఒకేషనల్ ద్వితీయ సంవత్సరం పరీక్ష ఫలితాల్లో సానియా అనే విద్యార్థిని టౌన్ ఫస్ట్ ర్యాంకు సాధించింది. బుధవారం ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సరం ఫలితాలు విడుదలయ్యాయి. ఈ పరీక్షల్లో వనపర్తి జిల్లా కేంద్రంలోని శ్రీ చైతన్య ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థినిలు కళాశాలతో పాటు టౌన్ ఫస్ట్ ర్యాంకులు సాధించి విజయదుందుబీ మోగించారు. (%వీూఎఔ-ఖీ%) ద్వితీయ సంవత్సరంలో సానియా అనే విద్యార్థిని 1000/960 మార్కులు సాధించి కళాశాల తోపాటు వనపర్తి టౌన్ ఫస్ట్ విజేతగా నిలిచింది. సుష్మా అనే విద్యార్థిని 1000/938 మార్కులు సాధించి కళాశాల రెండవ ర్యాంకు సాధించింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రభు లింగం, యాజమాన్య సభ్యులు ఎండి.చాంద్ పాషా, రాంరెడ్డి, పార్వతి లు విద్యార్థినిలను అభినందించారు. భవిష్యత్తులో మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. టౌన్ ఫస్ట్ ర్యాంకు సాధించిన విద్యార్థినికి పలువురు అభినందనలు తెలిపారు.



## టీసీఎఫ్ జిల్లా కమిటీ సమావేశం

**టీ మీడియా, ఏప్రిల్ 24, గోదావరిఖని ప్రతినిధి:**
తెలంగాణ కన్స్యూమర్ ఫోరం (టీసీఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు అంబరాథోడ్ ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. బుధవారం గోదావరిఖని ఎల్బీ నగర్ లో పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు, రంగు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బొల్లం మధుబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ వేణు పాల్గొని మాట్లాడారు. జిల్లా కమిటీలను మండల కమిటీలను, గ్రామ కమిటీలను వేయాలని సూచించారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. అనంతరం వేణును శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మూర్తి, స్వరూప, నీలావతి తదితరులు పాల్గొన్నారు.





## ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు ఉచిత వైద్య పరీక్షలు

**టీ మీడియా, ఏప్రిల్ 24, గోదావరిఖని ప్రతినిధి:**
రామగుండం నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. గోదావరిఖని లక్ష్మీ నగర్ లోని సిగ్మా ఆస్పత్రి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో రక్తపరీక్షలు, ఈసీజీ, టూ డి, షుగర్, లివర్ ఫ్యాక్ట్ తో పాటు జనరల్ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆసుపత్రి గుండె వైద్య నిపుణులు బి.రవీందర్, ఆసుపత్రి సీఈవో నరేష్ ఆధ్వర్యంలో ఈ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పూదరి కుమార్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు బైరం సతీష్ తో పాటు మామిడి సత్యం,మిక్కిలినేని శ్రీనివాస్ ఎస్.తిరుపతి రెడ్డి,దండే విజయకుమార్, ఏ.రమేష్,గంట రవి,టీ. రాజ్ కుమార్, ఎ.కుమార్, కె.మధుకర్,మూల శంకర్, మామిడి అశోక్,పి.శ్రీనివాస్,ఎండీ హాకీమ్,రంగు తిరుపతి, కంది నాగరాజు పాటుగా ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు దంపతులతో కలిసి పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాలో సత్తా చాటిన అమ్మాయి

**టీ మీడియా, ఏప్రిల్ 24, వనపర్తి బ్యూరో :**
ఇంటర్ ఫస్టియర్ ఫలితాల్లో వనపర్తి జిల్లా, ఏదుల గ్రామం, మండలానికి చెందిన ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు వీరపాగ రామకృష్ణ సోదరి వీరపాగ గీతాంజలి సత్తా చాటింది. ఆమెకు 440 కి 431 మార్కులు సాధించింది. తెలుగుబీ99, ఇంగ్లీష్‌బీ 77, బొటనీబీ60, జెయోలజీబీ 60, ఫిజిక్స్‌బీ 60, కెమిస్ట్రీబీ 55 మార్కులు సాధించింది దీంతో గీతాంజలి పై గ్రామస్తులు మరియు కుటుంబ సభ్యులు అభినందనలు తెలియజేస్తున్నారు.



## పోచమ్మ తల్లి బోనాలు

**టీ మీడియా ఏప్రిల్ 24 ఎండపల్లి :**
మండల కేంద్రంలో బుధవారం రోజున ముదిరాజుల కులదైవం అయినా పెద్దమ్మతల్లి బోనాలు కు ముందుగా పోచమ్మ తల్లి బోనాలు ఆడపడుచులు తీసి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి మొక్కులు చెల్లించు కున్నారు. పంబాల వారి ఆటపాటలతో డప్పు చప్పులతో పోచమ్మ తల్లి బోనాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు సబ్బ సత్తయ్య తడివేని శంకరయ్య పెసరి పోచయ్య సబ్బ రవి సబ్బజగన్ పెసరి మల్లేశం సబ్బ స్వామి పోచయ్య తడివేని లక్ష్మణ్ తడివేని అరవింద్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# ఘోర ప్రమాదం.. ముగ్గురు స్పాట్ డెడ్

• ఇద్దరు పరిస్థితి విషమం

**టి మీడియా, ఏప్రిల్ 24,కావాలి :**
నెల్లూరు జిల్లా కావలి సమీపంలోని ముసునూరు టోల్ ప్లాజా వద్ద బుధవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. ఇద్దరు పరిస్థితి విషమంగా ఉంది. పోలీసులు సమాచారం మేరకు.. చెన్నైలోనే ఇమిటేషన్ గోల్డ్ కొనుక్కొని తిరిగి పశ్చిమగోదావరి జిల్లా కొయ్యలగూడెం వెళ్తున్నారు. కారు కావలి మండలం ముసునూరు వద్ద లారీని క్రాస్ చేస్తుండగా మరో లారీని కార్ ఢకొరెది. దీంతో కారులోని ఐదుగురులో ముగ్గురు అక్కడికక్కడే ముగ్గురు దుర్మరణం చెందారు. మరో ఇద్దరు పరిస్థితి విషమంగా ఉంది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మృత దేహాలను కావలి ఏరియా ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



## ఇంటర్ ఫలితాలు.. 470కి 468 మార్కులు

**టి మీడియా, ఏప్రిల్ 24, కామారెడ్డి :**
ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఫలితాల్లో కామారెడ్డి జిల్లా అంతంపల్లికి చెందిన వలకొండ చర్విత సత్తా చాటింది. ఎంపీసీలో ఆమెకు 470 మార్కులకు 468 వచ్చాయి. ఇంగ్లిష్ 99 (థియరీ 79, ప్రాక్టికల్స్ 20), సంస్కృతంలో 99, మ్యాథ్స్ 1 %ూ%లో 75, మ్యాథ్స్ 1%దీ%లో 75, ఫిజిక్స్లో 60, కెమిస్ట్రీలో 60 మార్కులు సాధించింది. దీంతో చర్వితపై ప్రశంసలు కురుస్తున్నాయి.




## శ్రీ అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ, బొడ్డురాయి ప్రతిష్ట మహోత్సవం

**టీ మీడియా, ఏప్రిల్ 24, వనపర్తి బ్యూరో :**
భిన్న సంస్కృతులకు నిలయం తెలంగాణ ఇక్కడ ఆచారాలు, సంప్రదాయలూ ప్రత్యేకం. సర్వమత సమ్మేళనాల మరిమళానికి నిలువుటద్దం. ప్రజల బాగోగులు, ఆపదల నుంచి కాపాడేందుకు ప్రతీ పల్లెలో భక్తి శ్రద్ధలతో బొడ్రాయిని ప్రతిష్ఠాంపజేస్తారు. దుష్టశక్తులు, ప్రకృతి ప్రకోపాల నుంచి కాపాడే సర్వదేవతల స్వరూపం బొడ్రాయి అని విశ్వసిస్తారు. ఈ క్రమంలోనే బొడ్రాయి పునఃప్రతిష్ఠాపనకు వనపర్తి జిల్లా శ్రీరంగాపురం మండలం నాగరాల గ్రామం వేదికగా కానుంది. అన్ని కులాలు కలిసి చేసుకునే ఒకే ఒక్క పండుగ బొడ్రాయి. ఏప్రిల్ 24 బుధవారం తేదీ నుంచి ఈ వేడుక ప్రారంభం అయ్యింది.



**శరీరనాభిలా గ్రామ నడిబొడ్డున ఏర్పాటుకు సన్నాహాలు**
ప్రజల బాగోగులు, ఆపదల నుంచి కాపాడేందుకు ప్రతీ పల్లెలో భక్తి శ్రద్ధలతో బొడ్రాయిని ప్రతిష్ఠాంపజేస్తారు. దుష్టశక్తు లు, ప్రకృతి ప్రకోపాల నుంచి కాపాడే సర్వదేవతల స్వరూపం బొడ్రాయి అని విశ్వసిస్తారు. ఏప్రిల్ 24తేదీ నుంచి 25 వరకు ఉత్సవాలను పెద్ద ఎత్తును నిర్వంహించేందుకు సర్వం సిద్ధం చేస్తున్నారు. ప్రతిష్టాత్మక బొడ్రాయి పునఃప్రతిష్ఠాపన మహోత్సవం ఘనంగా జరుగనుంది. అందుకు ప్రజలు కూడా తమ ఆడబిడ్డలను, బంధుమిత్రులను ఆహ్వానించుకుని. పండుగను ఘనంగా జరుపుకునేందుకు సిద్ధమవుతున్నారు.



**ఊరి నడిబొడ్డున**
ఆపదలో ఉన్న సమయంలో గ్రామదేవలే తమ కష్టాలను తీర్చుతారని ప్రజలు విశ్వసిస్తారు. గ్రామ దేవతలైన అమ్మవార్లకు ప్రతీకగా ఊరి మధ్యలో బొడ్రాయిని ప్రతిష్ఠించి బోనాలను సమర్పించి, ప్రత్యేక పూజలు చేస్తారు. ఆపై ఏటా కొలుపులు, పూజలు చేస్తారు. ఆ సమయంలో ఊరంతా ఏకమై కులమతాలకతీతంగా జాతరలా జరుపుతారు. గ్రామ నడిబొడ్డున నిలుపుగా నాటిన బొడ్రాయిని (బొడ్డురాయి) అని పిలుస్తారు. ఊరి పొలిమేరలను నిర్ణయించి చుట్టూ వైశాల్యానికి మధ్య భాగంలో బొడ్డురాయిని ప్రతిష్ఠించి, శాస్త్రోక్తంగా పూజలు జరిపిస్తారు. మానవ శరీర మధ్య భాగంలో నాభిలాగా గ్రామానికి మధ్యభాగంలో ఉండటంతో దాన్ని బొడ్రాయి అని పిలుస్తారు.

**బ్రహ్మ, విష్ణు, శివుడు స్వరూపం**
గ్రామం మధ్యలో ప్రతిష్ఠించే బొడ్రాయి మూడు భాగాలుగా ఉంటుంది. కింది భాగాన్ని బ్రహ్మస్వరూ పంగా భావించి నాలుగు పలకలుగా చెక్కుతారు. మధ్య భాగాన్ని విష్ణువుకు ప్రతీకగా ఏనిమిది పల కలతో, పైభాగాన్ని శివుడి స్వరూపంగా భావించి లింగకారంగా చెక్కుతారు. ఊరి మధ్యలో గద్దెను నిర్మించి, దానిపై బొడ్రాయిని ప్రతిష్ఠిస్తారు. అంతకు ముందు బొడ్రాయి కింద ఏనిమిది మంది పొలిమె ర దేవతల ఆదిదేవత స్త్రీశక్తి స్వరూపిణిగా కొలిచే శీతలాదేవి అమ్మవారి యంత్రాన్ని ప్రతిష్ఠిస్తారు. పొలిమెరల్లో దిక్కులా వారీగా సర్వతోభద్ర యంత్రాన్ని భక్తి పూర్వకంగా స్థాపన చేస్తారు. బొడ్రాయి ప్రతిష్ఠాపన సమయంలో ఆడబిడ్డలను పిలుచుకుని, వారికి నూతన వస్త్రాలను సమర్పిస్తారు. అమ్మవార్ల వద్ద ఆడబిడ్డలతో కలిసి గ్రామస్థులంతా ప్రత్యేక పూజలు చేస్తారు. శ్రీ అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ , ధ్వజ శిఖర నవగ్రహ నాభిశిల (బొడ్డురాయి) ప్రతిష్ట మహోత్సవ వనపర్తి జిల్లా శ్రీరంగాపురం మండలం నాగరాల గ్రామంలో ప్రారంభమయ్యాయి.

ఆంజనేయం మహవీరం బ్రహ్మ, విష్ణు శివాత్మకం తరునార్కం ప్రభం శాతం రామదూతం నమామ్యహం స్వస్తిశ్రీ క్రోధి నామ సంవత్సరం, ఉత్తరాయనం వసంతఋతువు, చైత్రమాసము బహుళ పాడ్యమీ నుండి బహుళ తదియ వరకు అనగా 24,25,26 వరకు 26-04-2024 శుక్రవారము బహుళ తదియ అనురాధ నక్షత్రయుక్త, మిధునలగ్నంలో ఉదయం 09-45 ని?లకు యంత్ర విగ్రహ ప్రతిష్ట, కుంభాబిషేకము.

## మత్స్యకారులను నిండా ముంచిన ఎండలు

• నీటి శాతం తగ్గి చనిపోయిన చేపలు

**టీ మీడియా,ఏప్రిల్ 24, చిన్నంబావి:**
చిన్నంబావి మండల లోని బెక్కం గ్రామం లో గల చెరువు లో అధిక ఎండల వల్ల నీటి శాతం తగ్గి చెరువులో పెద్ద మొత్తం లో చేపలు చనిపోయాయి.చెరువు లో దాదాపు పది లక్షల రూపాయలు గల మత్స్య సంపద ఉందని ఇప్పటి కే సుమారు రెండు లక్షల విలువ గల చేపలు చనిపోయాయని.దాదాపు 80 కుటుంబాలు ఈ చెరువు పైన ఆధారపడి జీవనోపాధి కొనసాగిస్తున్నారని మత్స్యకారులు ఆందోళన వ్యక్తం చేశారు.గతం లో చెరువు నీటి మట్టం లోతు గా ఉండటం వల్ల చెరువు లో చేపలు గతం లో ఎప్పుడు చనిపోలేదు కానీ ఇప్పుడు కాలువల ద్వారా మట్టి కొట్టుకొచ్చి చెరువు లో పేరుకుపోవడం తో నీటి మట్టం క్రమేపి తగ్గుకుంటూ వస్తుంది.చెరువు ను పూడిక తీయక పోవడమే ఈ ఘటనకు కారణమని అన్నారు.ఈ విషయం పై అధికారులు,పాలకులు, స్పందించి తగు చర్యలు తీసుకోవాలని మత్స్యకారులు కోరుతున్నారు.చేపల మృతి తో నష్ట పోయిన మత్స్యకారుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని మత్స్యకారులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.






## జూనియర్ ఇంటర్ పరీక్ష ఫలితాలు

**టీ.మీడియా, ఏప్రిల్,24 ఆత్మకూరు:**
ఆత్మకూరు మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల పరీక్ష ఫలితాలలో సత్తా చాటిన విద్యార్థులు యోగేష్ (ఎంపీసీ) 762, రాజేశ్వరి (బైపిసి)884, టి సుస్మిత( సి ఈ సి )788, టి శివ (హెచ్ ఈ సి) 842, మానస (ఒకేషనల్ ఓ ఏ) 816,ఎం నాగార్జున (ఏ ఈ టి) 793,పి కావేరి (సి టి) 908. ఇంటర్ ఫస్టియర్ లో కే. యమునా (ఎంపీసీ )340, అనూష (బైపిసి) 397 జె.అశ్విని (సి ఈ సి) 439, డి. అశ్విని (హెచ్ఈసి )439 , వి.చిన్నారి( ఒకేషనల్ ఓఏ) 427,నందకిషోర్ (ఏ ఈ టి )393,లోకేష్( సిటీ) 384ఫస్ట్ ఇయర్ పర్సంటేజ్- 65% సెకండ్ ఇయర్ పర్సంటేజ్ -68% విద్యార్థులు ప్రతిభ కనబరచడం జరిగింది.




## ఉదయించే సూర్యుడు గుర్తుకే మన ఓటు

**టీ మీడియా, ఏప్రిల్ 24 గోదావరిఖని ప్రతినిధి:**
రామగుండం కార్పొరేషన్ స్వర్ణకార సంఘం అధ్యక్షులుగా బరిలో ఉన్న కందుకూరి నిరంజన్ చారి ఉదయించే సూర్యుడు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని స్వర్ణకారులను కోరారు. స్వర్ణకారుల కుటుంబ సభ్యులకు ఏ ఆపద వచ్చినా నేనున్నానంటూ వెంటనే హక్కున చేర్చుకునే ఆయనను గెలిపించుకునే బాధ్యత ప్రతి ఒక్కరిది అని పిలుపునిచ్చారు.గత ఆరు నెలల వ్యవధిలో అధ్యక్ష పదవి బాధ్యతలు చేపట్టి అహర్నిశలు స్వర్ణకారుల కోసం కృషి చేశారని పేర్కొన్నారు. మధ్యంతర ఎన్నికల్లో భాగంగా మరోసారి బరిలో నిలిచిన కందుకూరి నిరంజన్ చారిని తమ అమూల్యమైన, వజ్రాయుధమైన ఓటును ఉదయించే సూర్యుడు గుర్తుపై వేసి గెలిపించాలి.




## వరి పంట కు మద్దతు ధర ఇవ్వాలి
- దయానంద్ ముదిరాజ్

**టీ మీడియా, ఏప్రిల్ 24, వనపర్తి బ్యూరో :**
వనపర్తి నియోజకవర్గ కాంటెస్టెడ్ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్ గోపాల్ పేట పరిసర ప్రాంతాలలో వరి పంట సాగులను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే చాలా వరకు పంట కోతకు వచ్చాయి. రైతులు మార్కెట్లో దళారుల బారిన పడకుండా రైతులకు మద్దతు ధర అందజేయాలి న్యాయం చెయ్యాలి . రైతులను ఇబ్బందులకు గురిచేసే వారిపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ధాన్య%శీ% నిలువ ఉంచుటకు రైతులకు అన్ని వసతులను ఏర్పాట్లు చెయ్యాలని కోరారు.



## తునిక కొలతల శాఖ ఆధ్వర్యంలో ముమ్మరంగా తనిఖీలు

**టీ మీడియా, ఏప్రిల్ 24, వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లా తునిక కొలతల శాఖ జిల్లా అధికారి డి సత్యనారాయణ ఆధ్వరంలో తన సిబ్బందితో కలిసి వాటర్ బాటిల్స్ అమ్మే దుకాణాలపై దాడులు నిర్వహించారు. మినరల్ వాటర్ అధిక ధరలకు అమ్ముతున్నట్లుగా గుర్తించి కేసులు నమోదుచేయడం జరిగిందని తెలిపారు. షాప్స్1 జగదంబ వైన్స్.2 యు. ఆర్. లిక్కర్ మార్ట్.3 మీత్వా వైన్స్ పై రూ.5000 పెనాల్టీ వేయడం జరిగింది.4 బి వి కే వైన్స్ షాప్ పై రూ.5000 పెనాల్టీ వేయడం జరిగింది.5 బాలాజీ కూల్ డ్రింక్ షాప్ పై రూ.5000 పెనాల్టీ వేయడం జరిగింది తెలిపారు.



## వధూవరులను ఆశీర్వదించిన దుద్దిళ్ల శ్రీను బాబు

**టీ మీడియా ,ఏప్రిల్ 24 ,మల్హర్ రావు:**
రాష్ట్ర ఐటి,పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సోదరుడు,శ్రీపాద ట్రస్ట్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకుడు దుద్దిళ్ల శ్రీనుబాబు బుధవారం కాటారం, మల్హర్ మండలాల్లో పలు వివాహ కార్యక్రమాలకు హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా చింతకానిలో ముక్కెర రవలి శ్రీనివాస్,తాడిచేర్ల గ్రామములో శ్రీరాములు కవిత రాములు, కొండంపేటలో శనిగరం అనూష రమేష్ తదితర వివాహాల వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ చింతలపల్లి మలహల్ రావు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మల్కా ప్రకాష్ రావు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గడ్డం క్రా%శీ%తి, కాంగ్రెస్ నాయకులు దన్నపనేని సురేష్ రావు,కేశారపు చెంద్రయ్య, మేనం సతీష్,ఇందారపు చెంద్రయ్య,కుంట సది,బొబ్బిలి రాజు గౌడ్, ఉదయ్,పుప్పాల రాజు,మేనం శ్రీనివాస్ పాల్గొన్నారు.



## శ్రీవైష్ణవి జూనియర్ కళాశాల ప్రభంజనం

**టీ మీడియా, ఏప్రిల్ 24, భువనగిరి:**



యాదాద్రి భువనగిరి జిల్లాలో శ్రీ వైష్ణవి జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ ఫలితాలలో ప్రభంజనం సృష్టించింది ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మధిర మల్లేశం కళాశాల ఫలితాలను ప్రకటించారు. ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను అహర్నిశలు కృషిచేసిన అధ్యాపకులను అభినందించారు. కళాశాలకు వచ్చిన ఫలితాల పట్ల సంతోషం వ్యక్తపరిచారు. ద్వితీయ సంవత్సరం 1000 మార్కులకుగాను ఎంపిసి. విభాగంలో ఆమేషా బేగం 991 మార్కుల తో రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంకు, బైపిసి విభాగంలో షిఫా అహ్మద్ 986 మార్కులతో రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించారు. సిఇసి. విభాగంలో: సిహెచ్. నవ్యశ్రీ 968 మార్కులతో రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించారు. ఎం ఈ సి విభాగంలో సిహెచ్. వరుణ్ చారి 878 మార్కులతో రాష్ట్ర స్థాయి ర్యాంకు, ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ. విభాగంలో ఎస్, సాయికృతి 466/470 మార్కులతో రాష్ట్రస్థాయి లో 4వ ర్యాంకు సాధించారు.బి పి సి విభాగంలో సిఇసి మచ్చ భవ్యశ్రీ 436/440 మార్కులతో రాష్ట్రస్థాయిలో 3వ ర్యాంకు సాధించారు. సుమయ్య 485/500 మార్కులతో రాష్ట్ర స్థాయి, ర్యాంకు సాదించారు. ద్వితీయ సం?లో 85 మంది విద్యార్థులు 900 లకు పైగా మర్కులు సాధించారు.ప్రథమ సంవత్సరమలో 90 మంది విద్యార్థులు 400 మార్కులకు పైగా సాధించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ పడాల శ్రీనివాస్ , అధ్యాపక బృందం ,విద్యార్థినీ, విద్యార్థులను అభినందించారు.






## సీఆర్‌పీఎఫ్ క్యాంప్‌లో కలకలం..
# డీఎస్పీ మృతి

**టీ మీడియా, ఏప్రిల్ 24, భద్రాద్రి కొత్తగూడెం :**జిల్లా చర్ల మండలం పూసుగుప్ప గ్రామంలో సీఆర్పీఎఫ్ క్యాంప్ లో గన్ మిస్ ఫైర్ అయ్యి సీఆర్పీఎఫ్ డీఎస్పీ మృతి చెందారు. సీఆర్పీఎఫ్ 81వ బెటాలియన్ క్యాంపులో డీఎస్పీగా విధులు నిర్వహిస్తున్న శేషగిరి.. గన్ మిస్ ఫైర్ కావడంతో బుల్లెట్ ఆయన ఛాతిలోకి దూసుకెళ్లింది. వెంటనే ఆయనను భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు. అయితే, శేషగిరి అప్పటికే చనిపోయినట్లు డాక్టర్లు నిర్ధారించారు., ఈ ఘటనపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మిస్ ఫైర్ జరిగిందా? లేక ఆత్మహత్యనా? అనేదానిపై స్పష్టత రావాల్సి ఉంది. అధికారులు వివరాలను గోప్యంగా ఉంచుతున్నారు. దీంతో ఈ ఘటనపై పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

**ఆత్మహత్యకు పాల్పడ్డారా?**

గతంలోనూ అక్కడ ఇలాంటి ఘటనలు జరిగినట్లు తెలుస్తోంది. క్యాంపులో గన్ మిస్ ఫైర్ కావడం, ఓ కానిస్టేబుల్ ఆత్మహత్య చేసుకోవడం వంటి ఘటనలు చోటు చేసుకున్నాయి. తాజాగా జరిగిన ఘటనలో గన్ మిస్ ఫైర్ అయ్యిందా? లేక డీఎస్పీ శేషగిరి ఆత్మహత్యకు పాల్పడ్డారా? అన్న దానిపై స్పష్టత రావాల్సి ఉంది. దీనిపై ఉన్నతాధికారులు దర్యాప్తు చేపట్టారు. డీఎస్పీ మృతికి కారణాలు ఏంటి అన్నదానిపై ఉన్నతాధికారులు విచారణ చేస్తున్నారు. సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకుంటున్నారు.

**పూసుగుప్ప క్యాంప్ అంటేనే హడల్.**


మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. మృతుడి కుటుంబసభ్యులకు కూడా సమాచారం ఇచ్చారు అధికారులు. విధి నిర్వహణలో ఉన్న ఇబ్బందులతో డీఎస్పీ ఆత్మహత్యకు పాల్పడ్డారా? లేక అధికారుల వేధింపులు ఏమైనా ఉన్నాయా? అన్న కోణంలోనూ ఉన్నతాధికారులు విచారణ జరుపుతున్నారు. క్యాంప్ లో జరుగుతున్న వరుస ఘటనలు సిబ్బందిని, అధికారులను ఆందోళనకు గురి చేస్తున్నాయి. పూసుగుప్ప సీఆర్పీఎఫ్ క్యాంప్ అంటేనే.. అంతా హడలిపోతున్నారు. పూసుగుప్ప క్యాంప్ అంటేనే బలవన్మరణాలకు కేరాఫ్ అడ్రస్ గా మారిందని చెప్పుకుంటున్నారు.

## ఇంటర్‌లో ఫెయిల్ అయిన ఇద్దరు విద్యార్థులు..
# -మనస్థాపానికిగురై ఆత్మహత్య



**టీ మీడియా ఏప్రిల్ 24.హైదరాబాద్:**ఇంటర్ పరీక్షా ఫలితాల్లో ఫెయిల్ అయినందుకు ఇద్దరు విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారు. ఏప్రిల్ 24న బుధవారం ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాలు విడుదల చేశారు బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ అధికారులు. ఫలితాలు వెలువడిన వెంటనే తెలంగాణలోని మంచిర్యాల జిల్లాకు చెందిన ఇద్దరు ఇంటర్మీడియట్ విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. విద్యార్థులిద్దరూ ఎంపీసీ మొదటి సంవత్సరంలో చేరారు. తెలంగాణలోని నస్పూర్ మండలం దొరగారిపల్లి గ్రామానికి చెందిన గట్టిక తేజస్విని (18) మ్యాథ్స్ 1ఎ, 1బి రెండు పేపర్‌లు ఫెయిల్ అయిందని తెలుసుకుని చీరతో బెడ్‌రూమ్‌లోని సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఆమె మంచిర్యాలలోని అల్ఫోర్స్ జూనియర్ కళాశాలలో చదువుతోంది. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ఆమెను మంచిర్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. సిసిసి నస్పూర్ పోలీస్ స్టేషన్‌లో ఆమె తండ్రి శంకర్ ఫిర్యాదు ప్రకారం, ఆమె తన మ్యాథ్స్ పరీక్షకు సంబంధించిన రెండు పేపర్లలో ఫెయిల్ కావడంతో మనస్థాపానికిగురై ఇలాంటి ఘటనకు పాల్పడిందని తెలిపాడు.

తేజస్విని ఘటన మరువక ముందే ఇలాంటి ఘటనే మరొకటి చేటు చేసుకుంది. తాండూరు గ్రామానికి చెందిన అచలాపూర్ మండలం మైతం నారాయణ కుమారుడు మైతం సాత్విక్ (18) తన ఇంట్లో ఎవరూ లేని సమయంలో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. బెల్లంపల్లివాస్‌లోని ప్రగతి జూనియర్ కళాశాలలో ఎంపీసీ గ్రూప్ మొదటి సంవత్సరం చదువుతున్న సాత్విక్ కొన్ని సబ్జెక్టుల్లో ఫెయిల్ కావడంతో నిరుత్సాహానికి గురయ్యాడు. ఈ విషయం ఇంట్లో చెబితే ఎక్కడ మందలిస్తారో అన్న భయంతో తల్లిదండ్రులకు చెప్పలేక మానసిక క్షోభకు గురై ప్రాణాలు విడిచాడు. ఈ ఘటనపై తాండూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇద్దరి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.




# నీటి కష్టాలు తీర్చండి మహాప్రభో..

- వ్యవసాయ బోర్ల నుండి త్రాగునీరు నీరు
- మూడు నెలలుగా ఇబ్బందులు

**టీ మీడియా, ఏప్రిల్ 24, మహానంది:**

మండలం గాజులపల్లె గ్రామ పరిధిలోని గుండంపాడు వెళ్లే రస్తా యందు సుందరయ్య నగర్ లో ప్రజలు నీటి కష్టాలతో ఇబ్బందులు పడుతున్నామని బుధవారం ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు. రోజువారీ అవసరాలకు వాడుకునేందుకు, త్రాగేందుకు సైతం నీటికి సుందరయ్య నగర్ కాలనీ వాసులు అనేక కష్టాలు పడాల్సి వస్తుంది.వేసవిలో తాగునీటికి ఇబ్బంది రాకుండా, ముందస్తు చర్యలు చేపట్టి, ప్రజల దాహార్తిని తీర్చేందుకు అధికారులు చర్యలు చేపట్టాల్సి ఉంది. ప్రజలు గుక్కెడు నీళ్ల కోసం పంట పొలాల్లో ఉన్న బోరు బావుల నుండి బిందెలతో నీళ్లు తెచ్చుకోవాల్సిన పరిస్థితులు నెలకొంది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... దాదాపు మూడు నెల రోజులుగా చుక్క నీరు లేక ఇబ్బంది పడుతున్నామని,




అక్కడ ఉన్న చేతి పంపు బోరింగ్ల రెండు బోర్లు భూగర్భ జలాలు అడుగంటిపోవడంతో, నీరు రావడంలేదని, వ్యవసాయ బోర్ల నుండి నీరు తెచ్చుకుంటున్నట్లు తెలిపారు. పలుమార్లు అధికారులకు విన్నవించుకున్న పట్టించుకున్న దాఖలాలు లేవని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మమ్మల్ని జర పట్టించుకోండి మహాప్రభో అంటూ వాపోతున్నారు. ఇలాంటి పరిస్థితులు మునుపెన్నడు చూడలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.విద్యుత్ సరఫరా లేకపోతే వ్యవసాయ బోర్ల వద్ద కూడా నీటి కోసం పడిగాపులు కాయాల్సిందేననీ,నీళ్ల తెచ్చుకోవడానికి విద్యుత్ లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు.పంచాయతీ అధికారులు తాగునీటి కోసం ప్రజలు కష్టాలు పడుతున్నా, సమస్య పరిష్కారం కోసం అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి, సుందరయ్య నగర్ కాలనీలో, నెలకొన్న తాగునీటి సమస్యను, పరిష్కరించాలని కోరుతున్నారు.

## కేటీ రామారావు పర్యటనకు మేయర్ గుండు సుధారాణి డుమ్మా

- బీఆర్ఎస్‌లో ఉన్నట్లా..? లేనట్లా..?

**టీ మీడియా ఏప్రిల్ 24.వరంగల్ :**



మేయర్ గుండు సుధారాణి ఇప్పుడు ఏ పార్టీ..? బీఆర్ఎస్‌లో ఉన్నట్లా..? లేనట్లా..? లోక్‌సభ ఎన్నికల వేళ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు పర్యటనకు ఆమె డుమ్మా కొట్టారు. దీంతో ఆమె పార్టీ కార్యక్రమాలకు సుధారాణి దూరంగా ఉండటం వెనుక అసలు కారణం ఏమిటి..? బీఆర్ఎస్ ఫ్లెక్సీలలో ఆమె ఫోటోలు వద్దనుకొనే తొలగించారా..? ఇదే ఇప్పుడు ఉమ్మడి వరంగల్ జిల్లాలో హాట్‌టాపిక్‌గా మారింది.బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వరంగల్ పర్యటనతో మేయర్ గుండు సుధారాణి పొలిటికల్ కెరీర్ పై సర్వత్రా చర్చ జరుగుతుంది.. వరంగల్ తూర్పు నియోజక వర్గ బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశానికి మేయర్ గుండు సుధారాణి డుమ్మా కొట్టడం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ అవుతోంది.వరంగల్ జిల్లాలోనే వర్ధన్నపేట, వరంగల్ తూర్పు నియోజక వర్గాల బీఆర్ఎస్ మీటింగ్ మంగళవారం జరిగింది.. ఈ సమావేశాల నేపథ్యంలో కేటీఆర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అయితే కేటీఆర్‌కు స్వాగతం పలుకుతూ సమావేశాల దగ్గర ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలలో మేయర్ సుధారాణి ఫోటో ఎక్కడ కనిపించలేదు. ఇంతకు మేయర్ సుధారాణి బీఆర్ఎస్ పార్టీలో ఉన్నట్టా?.. లేనట్టా.. అని జిల్లాలో చర్చ జరుగుతుంది.బీఆర్ఎస్ వర్గాలలో కూడా రకరకాల గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇటీవలే కుమారుడుతో కలిసి సీఎం రేవంత్ రెడ్డిని మేయర్ గుండు సుధారాణి కలిసిన విషయం అందరికీ తెలిసిందే. ఈ నేపథ్యంలోనే గుండు సుధారాణిని బీఆర్ఎస్ పార్టీ పక్కన పెట్టిందనే చర్చ జరుగుతుంది. త్వరలోనే పార్టీ మారుతారన్న వార్తలు వెలువడ్డాయి. దీంతో బీఆర్ఎస్ కార్యక్రమాలకు ఆమె దూరం అవుతున్నారన్న టాక్ వినిపిస్తోంది. తాజా పరిణామాలు చూస్తుంటే వరంగల్ మహానగరంలో రాజకీయాల్లో తీవ్ర చర్చ నడుస్తోంది.

## వైసిపి ర్యాలీలో అపశ్రుతి

**టీ మీడియా, ఏప్రిల్ 24,అవనిగడ్డ:**



కృష్ణా జిల్లా అవనిగడ్డలో వైసిపి అభ్యర్థి సింహాద్రి రమేశ్ బాబు నామినేషన్ సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో అపశ్రుతి చోటు చేసుకుంది. బాణసంచా నిప్పురవ్వలు పడి టిడిపి కార్యకర్త ఇల్లు దగ్ధమైంది. అయితే, ఈ ఘటన యాదఅచ్ఛికంగా జరిగిందా? లేక కక్షపూరితంగా చేశారా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. వివరాల్లోకి వెళితే.. అవనిగడ్డ ప్రధాన రహదారికి సమీపంలో టిడిపి కార్యకర్త యాసం వెంకటేశ్వరరావు, అతని పెదనాన్న కుటుంబసభ్యులు కలిసి ఒకే ఇంట్లో నివాసముంటున్నారు. ఆ ఇల్లు ప్రభుత్వ స్థలంలో ఉందని, గత రెండేళ్లుగా ఆ స్థలాన్ని స్వాధీనం చేసుకునేందుకు వైసిపి నాయకుల ప్రోద్భలంతో గ్రామపంచాయితీ, రెవెన్యూ అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే ఆ స్థలంలో ఉన్న మరుగుదొడ్లు తొలగించారు. దీంతో వెంకటేశ్వరరావు హైకోర్టు నుంచి స్టే తెచ్చుకున్నారు. కోర్టు స్టే ఇచ్చిన తర్వాత కూడా స్థలం స్వాధీనం చేసుకునేందుకు రెండు సార్లు ప్రయత్నించారు. ఈ నేపథ్యంలో బుధవారం వైసిపి ఎమ్మెల్యే సింహాద్రి రమేశ్ బాబు నామినేషన్ ర్యాలీ సందర్భంగా వైసిపి శ్రేణులు కాల్చిన బాణసంచా ఆ ఇంటిపై పడి పూర్తిగా కాలిపోయింది. ఇంట్లో ఉన్న రూ.2లక్షల విలువైన గ్రానైట్, టైల్స్, ఏడు తులాల బంగారం, రెండు కుటుంబాలకు చెందిన ఫర్నిచర్ పూర్తిగా కాలిపోయాయి. ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలికి చేరుకుని మంటలు అదుపు చేశారు.

## ఇంటర్ ఫలితాల్లో గురుకుల విద్యార్థినుల ప్రతిభ

**టీ మీడియా ,ఏప్రిల్ 24 , తంగళ్ళపల్లి:**

బుధవారం విడుదలైన ఇంటర్ ఫలితాల్లో పీఎం శ్రీ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/ కళాశాల విద్యార్థినిలు ఉత్తమ ఫలితాలను సాధించారు .ద్వితీయ సంవత్సరం బైపిసి లో కే.మాధురి 984, ఎం. నందిని 975, జి.అపరంజిత 961, కె. అక్షిత 970, బి.అంకిత 953, ఎంపీసీ లో జి.సింధుజ 978, బి. యమున977, కె. శృతి 975, బి. స్పందన 971, కె. మానస 967 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరం బైపిసి లో బి.మమత 435, ఎం. చందన 429, బి.హరిప్రియ 428, డి . వర్షిని 425, టీ . శృతి 418, ఎంపీసీ లో బి.నందిని 465, జి.అక్షయ, కె. కీర్తన 460, పి.మానస 457,%ఎ%.వర్షిత 456 మార్కులు సాధించారు . ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ దర్శనాల పద్మ అభినందించారు. ద్వితీయ సంవత్సరంలో 100% ,ప్రథమ సంవత్సరం 95 % మంది విద్యార్థినిలు ఉత్తీర్ణత సాధించారని వారు తెలిపారు.

## ఇంటర్ ఫలితాల్లో మోడల్ ఫలితాలు

**టీ మీడియా ,ఏప్రిల్ 24 ,మల్హర్ రావు:**



మండలంలోని ఎడ్లపల్లి గ్రామపరిదిలోగల జంగిడిపల్లిలో ఉన్న తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ఈ సంవత్సరం ఇంటర్ ప్రథమ,ద్వితీయ పరీక్షల ఫలితాల్లో మో ,డల్, పాఠశాల వెనుకబడింది.పాఠశాలలోని ప్రథమ సంవత్సరంలో ఎంపిసి, బైపీసి, సిఇసి గృపుల్లో మొత్తం విద్యార్థులు 63 విద్యానభ్యసించగా 13 మంది విద్యార్థులు మాత్రమే ఉత్తీర్ణులై 21 శాతం సాధించారు.ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 63 మంది విద్యార్థులు విద్యానభ్యసించగా 20 మంది ఉత్థీర్ణులై 32 శాతం సాధించారు.ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎంపిసిలో ఎన్. స్వేత 431,ఎంపిసి సెంకర్ ఇయర్ లో టి.విజయ్ కుమార్ 935, సిఈసి ఫస్ట్ ఇయర్ 477 వైష్ణవి, సెకండ్ ఇయర్ లో 732 పూర్ణ చందర్ సాధించి కళాశాల టాపర్లుగా నిలిచినట్లుగా కళాశాల ప్రిన్స్ పాల్ ధూడ వెంకటేశ్వర్లు తెలిపారు.తాడిచెర్ల కళాశాలలో తగ్గిన ఉత్తీర్ణతమండల కేంద్రమైన తాడిచెర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ రిజల్ట్ గత సంవత్సరం కంటే ఉత్తీర్ణత పడిపోయింది. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో మొత్తం 68 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 15 మంది ఉత్తీర్ణులై 22 శాతం సాధించారు.ఇంటర్ రెండవ సంవత్సరంలో మొత్తం విద్యార్థులు 59 మంది పరీక్షకు హాజరు కాగా 17 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 28 శాతం సాధించారు.ఎంపిసి ప్రథమ సంవత్సరంలో 438 మార్కులతో కాలేజి టాపర్ గా రామిడి చాందిని,సెకండ్ ఇయర్ 892 మార్కులు లింగం మీనాక్షి, బైపిసి సెకండ్ ఇయర్ 854 మార్కులు నవిత,సిఈసి సెకండ్ ఇయర్ 617 మార్కులతో సూరం రమ కాలేజి టాపర్లుగా నిలిసినట్లుగా కళాశాల ఇంఛార్జి ప్రిన్స్ పాల్ ప్రవీణ్ కుమార్ తెలిపారు.కాస్తూర్బా ఆశ్రమ పాఠశాలలోమండలంలోని దుబ్బపేటలోని కాస్టూబ్బా గాంధి ఆశ్రమ పాఠశాలలో ఎంపీ హెచ్ డబ్యూ ఫస్ట్ ఇయర్ లో 15 మంది బాలికలకు 12 మంది ఉత్తీర్ణులై, 80 శాతం, ఎంపి హెచ్ డబ్ల్యూ సెకండ్ ఇయర్ లో 13 మంది బాలికలకు 12 మంది బాలికలు ఉత్తీర్ణులై, 92 శాతం సాధించారు.సిఈసి సెకండ్ ఇయర్ లో 10 బాలికలకు ఇద్దరు మాత్రమే ఉత్తీర్ణులై 20 శాతం సాధించారు.ఎంపి హెచ్ దబ్యూ ప్రథమ సంవత్సరంలో 424 మార్కులతో ఎస్ నందిని, సెకండ్ ఇయర్ 839 మార్కులతో పి మల్లీశ్వరి కాలేజి టాపర్స్ గా నిలిచినట్లుగా కళాశాల ప్రిన్స్ పాల్ వెన్నెల తెలిపారు.

## ఎన్నికలను బహిష్కరించిన 'రాజారం' గ్రామం

**టీ మీడియా ,ఏప్రిల్ 24 ,కోటపల్లి :**




'ఐదేండ్లకోసారి ప్రభుత్వాలు మారుతున్నా తమ సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదు కాబట్ట%ొ% ఈసార్వత్రిక ఎన్నికలకు మేం దూరంగా ఉంటున్నాం అని ప్రకటించారు%-% మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం రాజారం గ్రామస్థులు. ' ఎన్నికలప్పుడు వచ్చే నాయకులు.. తర్వాత మా వైపు కన్నెత్తి చూడటం లేదు. అందుకే ఈ లోక్‌సభ ఎన్నికలకు మేము దూరంగా ఉంటాం%-% అని మంగళవారం మంచిర్యాల జిల్లా కోటపల్లి మండలం రాజారం గ్రామస్థులు మూకుమ్మడిగా తీర్మానించారు. ఇప్పటికీ తమ గ్రామానికి సరైన రహదారి లేక అత్యవసర వైద్యానికి ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. ఆర్టీసీ బస్సు సౌకర్యం లేక ప్రయివేటు వాహనాలపై ఆధారపడుతున్నామన్నారు. ఇప్పటికైనా రాజారం నుంచి బబ్బెరుచెల్క వరకు, కావర్ కొత్తపల్లి నుంచి పార్‌పల్లి వరకు రహదారి మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు.

## వధూవరులను ఆశీర్వదించినఆదిత్య రెడ్డి

**టీ మీడియా, ఏప్రిల్ 24, వనపర్తి బ్యూరో :**




ఎదుట్ల గ్రామంలో అంజి సంధ్య వివాహానికి వారి ఆహానం మేరకు ఏఐపిసి స్టేట్ కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ రెడ్డి, అక్షయ్ గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## పోలీస్ తనిఖీల్లో 6,76,920/- రూపాయలు సీజ్

**టీ మీడియా ఏప్రిల్ 24.జోగులాంబ గద్వాల జిల్లా:**



లోక్ సభ ఎన్నికల కోడ్ లో బాగంగా జిల్లా వ్యాప్తంగా పోలీస్ స్టేషన్ ల పరిధిలో, సరి హద్దు చెక్ పోస్టు లలో పోలీస్ అధికారులు చేపడుతున్న వాహన తనిఖీలలో ఈ రోజు (బుధవారం) 6,76,920/- రూపాయలను పోలీస్ అధికారులు సీజ్ చేసి జిల్లా ఎన్నికల గ్రీవెన్స్ రిడ్రెసల్ కమిటి కి అప్పగించినట్లు జిల్లా ఎస్పీ శ్రీమతి రితిరాజ్ తెలిపారు.ఉండవల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో పుల్లూరు చెక్ పోస్టు దగ్గర నిర్వహించిన వాహనాల తనిఖిలలో ఐదుగురు వ్యక్తుల నుండి 3,97,420/- ( సలీం పాషా నుండి 1 లక్ష , షేక్ మహమ్మద్ ఫరూక్ నుండి 1 లక్ష, షేక్ అబ్దుల్లా నుండి 58,500/-, %వీణ% ఇమ్రాన్ నుండి 80,000/-, విశ్వనాథ్ రెడ్డి నుండి 58,920/-)రూపాయాల ను , ఐజ మండలం వెంకటాపురం స్టేజీ లో నిర్వహించిన వాహన తనిఖీలో ఒకరి నుండి 95,000/- రూపాయలను , మానో పాడు మండల%శీ% లో నిర్వహించిన వాహన తనిఖీలో ఒకరి నుండి 70,000/- రూపాయలను మరియు %ఖు% దొడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో నీ నందిన్నె చెక్ పోస్టు దగ్గర నిర్వహించిన వాహన తనిఖీలో ఒకరి వద్ద నుండి 1,14,500/- లను మొత్తం 6,76,920/- రూపాయలను ఏలాంటి రశీదు లేని వాటిగా గుర్తించి సీజ్ చేసి జిల్లా ఎన్నికల గ్రీవెన్స్ రిడ్రెసల్ కమిటీకి పోలీస్ అధికారులు అప్పగించినట్లు ఎస్పీ గారు తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున జోగుళాంబ గద్వాల్ జిల్లా పరిధిలో ఎవరైన 50 వేల రూపాయల కొద్దీ ఎక్కువ డబ్బులను తీసుకువెళ్లరాదని ఒక వేళ తీసుకెళ్తే తగిన రశీదులు ,పత్రాలు వాటి వివరాలు వెంట తీసుకెళ్ళాలని జిల్లా ఎస్పీ గారు ప్రజలకు సూచించారు.



## వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ మంత్రి

**టీ మీడియా, ఏప్రిల్ 24, వనపర్తి బ్యూరో :**

సీనియర్ కౌన్సిలర్ కాగితాల. లక్ష్మినారాయణ కూతురు వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ మంత్రి. బుధవారం పట్టణములో జరిగిన పలు వివాహ వేడుకలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు.సీనియర్ కౌన్సిలర్ లక్ష్మినారాయణ కూతురు లక్ష్మి మానస నవీన్ వివాహ వేడుక ఇందు గార్డెన్ నందు జరిగింది. ఇట్టి వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. మహిళా సంఘం నాయకురాలు ఈశ్వరమ్మ కుమారుడు, కావాలి.రవి కుమారుడు వివాహ వేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.అనంతరం పెబ్బేరు, శ్రీరంగాపుర్ మండలములో జరిగిన పలు శుభకార్యాలలో పాల్గొన్నారు.

## బోరుకు మరమ్మతులు చేసి సమస్యను పరిష్కరించాలి

**టీ మీడియా, ఏప్రిల్ 24, వనపర్తి బ్యూరో :**



వనపర్తి పట్టణలోని ఇందిరా కాలనీ 5వ వార్డ్ నందు దేవుని అంజనమ్మ ఇంటి పక్కన ఉన్నటువంటి బోరు గత రెండు రోజులుగా పని చేయకపోవడం వలన, ఇందిరా కాలనీ వార్డు ప్రజలకు మరియు. ప్రక్కనే ఉన్న వార్డు ప్రజలు నీళ్లు లేక తీవ్ర ఇబ్బందుల ఎదుర్కొంటున్నారు.ఈ విషయానికి పై మున్సిపల్ కార్యాలయము ఏఈ కి ఫోన్ ద్వారా సమాచారం ఇద్దామని పలుమార్లు ఫోను చేసిన కూడా లిఫ్ట్ చేయడం లేదు. మున్సిపల్ కమిషనర్ కి ఫోన్ చేసిన స్పందన లేదు. కావున సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకొని, పనిచేయని బోరును మరమ్మతులు చేసి వార్డు ప్రజల ఇబ్బందులు తొలగించే విధంగా చర్యలు తీసుకోగలరని జిటి .శ్యామ్ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులుఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ఆర్గనైజేషన్, వనపర్తి జిల్లా విజ్ఞప్తి చేశారు.



## మహానంది క్షేత్రంలో టెం'డర్'లు

- టెండర్లకు మొగ్గుచూపని టెండరు దారులు
-ఆరవసారి వాయిదా.

**టీ మీడియా, ఏప్రిల్ 24, మహానంది:**

పుణ్యక్షేత్రం కొబ్బరి చిప్పలు ప్రోగు చేసుకునేందుకు హక్కుకు గాను, నవగ్రహాల వద్ద దీపాలు అమ్మేందుకు హక్కు, వాహనాల పూజ చేసుకునేందుకు హక్కు లకు సంబంధించిన టెండర్లు బుధవారం ముచ్చటగా ఆరోసారి కూడా వాయిదా పడడం జరిగింది. ఆలయ అధికారులు గతంలో పాడిన టెండర్లకు, ఎక్కువ మొత్తం వైపు ముగ్గు చూపిస్తుంటే, టెండర్లు మాత్రం గత రేట్ల కంటే తక్కువ మొత్తం కావాలని కోరుకుంటున్నారు. ఈ కారణం చేత టెండర్లు జరుగుతుంది. ఈ టెండర్లు వాయిదా పడడం వల్ల, ఆలయ అధికారులు సిబ్బందిని ఉంచి టెండర్లు లేకుండా కొబ్బరి చిప్పల ప్రోగు చేసుకునేందుకు, వాహనాల పూజలు నిర్వహిస్తున్నారు. ఇలా సిబ్బంది చేత ఈ నిర్వహణ కొనసాగించడం వల్ల ఆలయ ఆదాయానికి భారీగా గండిపడుతుంది. అయినను ఆలయ అధికారులు మాత్రం టెండర్లు గతంలో కంటే ఎక్కువ మొత్తంలో పోవాలని ఆశిస్తున్నారు. ఇదే కాకుండా గతంలో పాడిన ఈ టెండర్లకు గాను డిపాజిట్లు కూడా ఇవ్వకుండా ఆలయ అధికారులు ఇబ్బందులు గురి చేస్తున్నారని, టెండర్ దారులు వాపోతున్నారు. గత సంవత్సరం టెండర్లు ముగిసి కూడా 45 రోజులు కావస్తున్న టెండర్ల డిపాజిట్లు ఇంకా ఇవ్వకపోవడం ఏంటి అని పలువురు విమర్శిస్తున్న వైనం. ఇప్పటికైనా ఆలయ అధికారులు ఆలయ ఆదాయమే పరమావధిక కాకుండా మానవతా దృక్పథంతో ప్రైవేటు టెండర్ దారులు గతంలో నష్టపోయారు. కావున తిరిగి కొంతమేర తగ్గించి, తిరిగి టెండర్లు నిర్వహిస్తే, పాత టెండర్ దారులు టెండర్లు తీసుకునేందుకు అవకాశాలు మెండుగా ఉన్నాయి.